పెన్ పవర్
పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

# రేషన్ డీలర్లు, యండియూ ఆపరేటర్లతో ఎమ్మార్వో సమీక్ష సమావేశం




**కావలి రూరల్ -పెన్ పవర్ ఫిబ్రవరి 28 :** రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు పౌర సరఫరా శాఖ ద్వారా అందజేసే రేషన్ బియ్యం, కందిపప్పు, చక్కెర, ఇతర సరుకులను ప్రతినెల పేద ప్రజలకు అందజేయాలని కోరుతూ శుక్రవారం కావలి రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో పి.శ్రావణ్ కుమార్, సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దార్ విజయమ్మ, ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెలలో రేషన్ సరఫరాకు సంబంధించి ఈరోజు కావలి పట్టణం రూరల్ మండలంలోని రేషన్ డీలర్లు మరియు యండియులతో సమీక్ష సమావేశం నిర్వహిం చడం జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రతి నెల ఒకటోవ తేదీ నుండి 17 వ తేదీ వరకు కావలి మండలంలో ఉన్న ప్రతి ఒక్క రేషన్ కార్డుదారుడికి రాష్ట్ర ప్రభుత్వం ఉచి తంగా అందజేసే రేషన్ బియ్యాన్ని కచ్చితంగా అందజేయాలని అన్నారు. ముఖ్యంగా కావలి పట్టణంలో ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ నివాసముంటున్న వారందరికీ పోర్టబుల్ కింద రేషన్ సరఫరా చేయాలన్నారు. అంతేకాకుండా రేషన్ పంపిణీకి సంబంధించి ఎక్కడ కూడా అవకతవకలకు తావు లేకుండా చాలా జాగ్రత్తగా పంపిణీ చేయాలని యండియు ఆపరేటర్లకి సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం ఇంచార్జ్ జగదీష్, కావలి పట్టణం మరియు రూరల్ పరిధిలోని రేషన్ డీలర్లు యండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.




# ప్రజా సేవకుడు ఎమ్మెల్యే కాకర్ల

## ఎమ్మెల్యేపై ఆరోపణలో హాస్యాస్పదం

### ఉదయగిరి నియోజకవర్గ బిజెపి ఇన్‌ఛార్జ్ కదిరి రంగారావు

**ఉదయగిరి పెన్ పవర్- ఫిబ్రవరి 28 :** ప్రజలు మెచ్చిన నేత ప్రజా సేవకుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని ఉదయగిరి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కదిరి రంగారావు పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల బిజెపి మండల నాయకులతో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కదిరి రంగారావు మాట్లాడుతూ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కొన్ని మీడియా ఛానల్స్ పత్రికలు యూ ట్యూబ్ ఛానల్‌లో నిరాధారమైన తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని, దీని వెనక ప్రతిపక్ష నాయకుల కుట్ర దాగి ఉందని తెలిపారు. గత మూడు సంవత్స రాల కాలంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అంటే ఏమిటో ప్రతి ఒక్కరికి తెలుసునని, అటువంటి నాయకుడు పై పనిగట్టుకుని ప్రచారం చేయడం ఇద్దూరంగా ఉందన్నారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజక వర్గానికి మేలు చేయాలన్న ఉద్దేశంతో అగ్ర దేశమైన అమెరికా నుండి పుణ్యభూమి రుణం తీర్చుకునేందుకు వచ్చిన నేతపై ఇకపై అభండాలు చేస్తే చూస్తూ ఊరుకు నేది లేదని తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. వార్తలు ప్రచారం చేసే ముందు నిజాన్ని నిర్ధారణ చేసుకొని, అధికారుల వివరణతో వార్తలు రాయాలన్నారు. ప్రతిపక్ష నాయకులు చిల్లర రాజకీయాలు చేసినందు వల్లే ప్రజలు బుద్ధి చెప్పారని, అయినప్పటికీ వారిలో మార్పు రాలేదన్నారు. ఎమ్మెల్యే ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నేరుగా ప్రజలను కలుసుకుంటూ ప్రజా సమస్యల తీరుస్తూ ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రభుత్వ సంక్షేమానికి వారధిగా నిలిచారని తెలిపారు. కోట్లాది రూపాయలు సొంత నిధులు వెచ్చించి కాకర్ల చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా అభాగ్యులను ఆదుకోవడంతోపాటు సంజీవని ఆరోగ్య రథం ద్వారా వైద్య సేవలు అందించి వింజమూరులో అన్నా క్యాంటీన్ ద్వారా పేద ప్రజల ఆకలి తీర్చిన నేత మన ఎమ్మెల్యే అని తెలిపారు. అటువంటి నేతపై మాట్లాడే ముందు వార్తలు రాసే ముందు ఆలోచన చేయాలని ఇకపై తప్పుడు కథనాలు ప్రచారం చేస్తే దీటుగా ఎదుర్కొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణయ్య,సాయి,వినోద్, వెంకటస్వామి నాయుడు, రోశయ్య,గట్టిపోయిన వెంకటేశ్వర్లు,చెన్నయ్య, మేకపాటి మాల్యాద్రి నాయుడు, మెంటా రమేష్, విజయ్, వేణు ,వాకా మాల్యాద్రి, హనుమారెడ్డి, వెంకటాద్రి, నేతాజీ సోలో మియా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో

# కదిలిన కొండాపురం



### వెంకటరంగాపురం నుండి గరిమెన పెంట వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న జంగిల్ తొలగింపు

### హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం, విద్యార్థినీ, విద్యార్థులు

**ఉదయగిరి పెన్ పవర్, ఫిబ్రవరి 28 :** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలతో కొండాపురం మండల నాయకత్వం కదిలింది. గ్రామ నాయకుడు అల్లిక మధు సారథ్యంలో వెంకటరంగాపురం నుండి గరిమెన పెంట వరకు రెండు కిలోమీటర్ల పొడవున రోడ్డుకు విరువైపులా ఉన్న కర్ర తుమ్మ చెట్లను, పిచ్చి మొక్కలను, తొలగించి విద్యార్థులకు, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా, రవాణాకు సౌకర్యం కల్పించారు. సుమారు 20 వేల రూపాయలను వెచ్చించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించారు. వెంకటరంగాపురం నుండి సుమారు 40మంది విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు గరిమెనపెంట లోని హైస్కూలుకు వెళుతూ ఉంటారు. చెట్లు వేపుగా పెరగడంతో భయాందోళనలో విద్యార్థులు ఉన్నారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి రాగా మండల నాయకత్వానికి రోడ్డు కు విరువైపులా ఉన్న చెట్లను తొలగించాలని ఆదేశాలిచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాలతో గ్రామ నాయకుడు అల్లిక మధు దగ్గరుండి జెసిపి సహాయంతో చెట్లను తొలగించారు. దీంతో వెంకట రంగాపురం మరియు గరిమెన పెంట గ్రామ వాసులు చుట్టుపక్కల గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా భావిశాస్త్రవేత్తల రూపకల్పనలో

# జాతీయ సైన్స్ దినోత్సవం వారోత్సవాలు



**కావలి పెన్ పవర్ ఫిబ్రవరి 28 :** నోబుల్ బహుమతి గ్రహీత ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త, సర్ సీవీ రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న ఫిబ్రవరి, 28 'జాతీయ సైన్స్ దినోత్సవం' సందర్భంగా కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయంలో ఉన్న రెడ్ క్రాస్ భవన్ లో ఫిబ్రవరి 21 వ తేదీ నుండి ఈరోజు 28వ తేదీ వరకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ, సందేశాత్మక పాటలు, నృత్య పోటీలు వైజ్ఞానిక ప్రదర్శనలు ఉత్తేజకరంగా సాగాయి. విచిత్రవేషధారణ పోటీ కింద జాతీయ నేతలు దేశనాయకులు శాస్త్ర వేత్తలు, పర్యావరణవేత్తల వేషాలతో విద్యార్థులు ఉత్సా హంతో పాల్గొన్నారు. ముందుగా ఆనంద్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డా.ఆనంద్, జేవీవీ గౌరవాధ్యక్షులు డా బి.రవికుమార్ సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సైన్స్ డే ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.ఆనంద్ మాట్లాడుతూ బాలలు శాస్త్రీయ దృక్పథాన్ని చిన్నప్పటి నుండి అలవరచుకోవాలనే ధ్యేయంతో జన విజ్ఞాన వేదిక 30 ఏళ్ల నుండి సైన్స్ దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంతో జరు పుతూ సమాజంలో శాస్త్రీయ చైతన్యం పెంపొందించే దృక్ప థంతో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. డా.రవికుమార్ మాట్లాడుతూ సర్ సీవీ రామన్ బాల్యం నుండే ప్రకృతిని పరిశీలిం చడం కొత్త విధానంలో ఆలోచించి కొత్త విషయాలు కనుగొనేలా ఉండేవారని అదే ఆయన 'రామన్ ఎఫెక్ట్' ను కనుగొనేందుకు కారణమైందన్నారు. దేశానికి డాక్టర్లు, ఇంజనీర్లేగాక నేటి ఎఐ యుగంలో శాస్త్రవేత్తలు చాలా అవసరమని విద్యార్థులు కొత్త విషయాలు కనుగొనే ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. జేవీవీ కార్యవర్గ సభ్యులు డా.పి.శివప్రసాద్ సైన్స్ దినోత్సవ పోటీల విజేతల బహుమతులకు దాతగా ముందుకు వచ్చినందుకు జనవిజ్ఞానవేదిక ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరినాథ్, కోశాధికారి టి.సుబ్బారామ శర్మ, డాక్టర్. శివ ప్రసాద్, డాక్టర్ మనోహర్ బాబు, డాక్టర్ ఆనంద్, జెవివి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ

### శివరాత్రి తిరునాళ్లలో భక్తులకు సేవలందించిన సిబ్బందికి నగదు బహుమతులు అందించిన డిపోమేనేజర్




**కావలి పెన్ పవర్ ఫిబ్రవరి 28 :** శివరాత్రి సందర్భంగా మొగిలిచర్ల, లింగసముద్రం క్షేత్రాలకు కావలి డిపో నుండి 25 ప్రత్యేక బస్సులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయగా, కావలి డిపో సిబ్బంది విశేష కృషి చేసి కిలోమీటర్‌కు 54.19 రూపాయలు ఆదాయం మరియు బస్సుకు 105 సీట్ల భర్తీ శాతం సాధించరని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. గత సంవత్సరం కంటే మూడు శాతం అదనంగా సీట్ల భర్తీ సాధించడం జరిగిందని, దీని కొరకు కావలి డిపో నందు 25 బస్సులకు సర్వీసు చేసిన కండక్టర్లు డ్రైవర్లు, వాలంటీర్లకు, సహకరించిన ట్రాఫిక్, మెకానికల్, ఆఫీస్ మరియు సెక్యూరిటీ సిబ్బందికి, యూనియన్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఆదాయం మరియు సీట్ల భర్తీలో మొదటి స్థానం సాధించిన కండక్టర్ పి.శ్రీనివాస్, డ్రైవర్ యస్కె జలీల్, ద్వితీయ స్థానం సాధించిన కండక్టర్ కె.రాంప్రసాద్, డ్రైవర్ బి.కోదండయ్య, తృతీయ స్థానం సాధించిన కండక్టర్ వై.శేఖర్, డ్రైవర్ ఎం.శ్రీనివాసులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ మేనేజర్ ఎం.కల్పనా రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) యస్కె ఖాదర్ మొహిద్దీన్, ట్రాఫిక్ సూపరింటెండెంట్ ఎం.రామకృష్ణ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 30 ప్రకారం

# పేదల నివసించే ఇళ్లకు రిజిస్ట్రేషన్

### ఎమ్మార్వో పి.శ్రవణ్ కుమార్




**కావలి రూరల్-పెన్ పవర్, ఫిబ్రవరి 28 :** జీవో నెంబర్ 30 ప్రకారం కావలి మండలంలో ఆక్షేపణలేని ప్రభుత్వ భూముల లో 2019 కి ముందు నుండి ఇల్లు కట్టుకొని నివసిస్తున్న ప్రజలు సచివాలయం లేదా మీ సేవ కేంద్రాలలో అప్లై చేసుకున్న ఎడల వారి ఇంటి స్థలాన్ని రెగ్యులరైజ్ చేస్తామని కావలి మండల తహసిల్దార్ పి.శ్రావణ్ కుమార్ తెలిపారు. దీనికి లాస్ట్ చివరి తేదీ డిసెంబర్ 31 వరకు ఉందని అన్నారు. కావున కావలి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దటమే ప్రభుత్వం లక్ష్యం

### డిఎల్‌పిఓ కె.రాధా మాధవి లత




**కావలి రూరల్-పెన్‌పవర్, ఫిబ్రవరి 28 :** గ్రామాల్లో ఉండే ఎస్. డబ్ల్యు.పి.సి. సెంటర్ లను ఉపయోగంలోకి తీసుకువచ్చి గ్రామాలను చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్ద టమే ప్రభుత్వం యొక్క లక్ష్యంమని కావలి డివిజన్ డి.ఎల్ పిఓ కె. రాధా మాధవి లత తెలిపారు. శుక్రవారం కావలి రూరల్ మండల పరిధిలోని మన్నగదిన్నే గ్రామంలో



డివిజన్ పరిధిలోని విస్తరణ అధికారులకు లోకల్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఎల్‌పిఓ కె.రాధా మాధవి లత పాల్గొన్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించి తద్వారా చెత్త నుండి సంపద తయారుచేసి కేంద్రాలను బలోపేతం చేసి గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దమే ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమం లో కావలి మండల ఇంచార్జి విస్తరణ అధికారి షేక్ అబ్దుల్ సమద్, మన్నగదిన్నె సర్పంచ్ చలంచర్ల ప్రభాకర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి డి.గీత, ఇతర మండలాల విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## ఎపియస్ ఆర్టీసీ ప్రయాణికులకు

# లక్కీడిప్ ద్వారా బహుమతులు

### డాక్టర్ రామస్వామి హాస్పిటల్స్ వారి సౌజన్యంతో కొనసాగుతున్న పథకం




**కావలి పెన్ పవర్-ఫిబ్రవరి28 :** ప్రయాణికులను ఆకర్షించడానికి ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో వారు ప్రారంభించిన పథకం విజయవంతంగా కొనసాగుతుందని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. డాక్టర్ రామస్వామి హాస్పిటల్స్ వారి సహకారంతో ప్రారంభించిన ఈ పథకం ప్రకారం బస్సులో ఒక పెట్టెను ఏర్పాటు చేస్తారు. బస్సులో ప్రయాణించినవారు తమ టికెట్ వెనుక తమ పేరు, ఫోన్ నెంబర్ వ్రాసి పెట్టెలో వేయాలి. నెలకు ఒకసారి లక్కీడిప్ ద్వారా రూట్ కు ఒక్కరిని ప్రయాణికులను ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేస్తారు. మంగళవారం లక్కీ డిప్ ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి వారికి విలువైన చీరలు అందజేశారు. పెద్దపవని - లింగసముద్రం రూటులో యస్కె నాయబ్ రసూల్ , కొమ్మి - కొండాపురం రూటులో యం సరోజినీ దేవి , అల్లూరు రూటులో జి పద్మ బహుమతులు అందుకున్నారు. బహుమతులను అసిస్టెంట్ మేనేజట్ ( ట్రాఫిక్ ) యం కల్పనా రెడ్డి బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం ఈ పథకాన్ని అల్లూరు, కొండాపురం, లింగసముద్రం రూట్లలోని బస్సులకు పరిమితం చేశామని అన్నారు. ఆయా రూట్ల ప్రజలు ప్రమాదభరితమైన అక్రమ వాహనాలలో కాక సురక్షితమైన, సౌకర్యవంతమైన ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలని, ఆకర్షణీయమైన బహుమతులు పొందాలని కోరారు. ఈ పథకానికి ఆర్థిక సహకారం అందిస్తున్న డాక్టర్ మంచికంటి రామస్వామికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపరింటెండెంట్ యం రామకృష్ణ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్, ఏడిసి యన్ మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాల



**కావలి, పెన్ పవర్ ఫిబ్రవరి 28 :** శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం లో భాగంగా శ్రీ సాయి పాఠశాల కరస్పాండెంట్ అయ్యలరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా, చక్కగా నిర్వహించారు. విద్యార్థులు పల్లె ప్రాంతపు వారు అయినప్పటికీ కరస్పాండెంట్ అనుభవ ర్యాలీ అయిన అయ్యల రెడ్డి మార్గదర్శకంలో సైన్స్ కార్యక్రమాన్ని ఎంతో సంతోషంగా ప్రదర్శించడం జరిగిందని, పట్టణము గ్రామ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు వాటర్ ప్యూరిఫై నిర్మాణాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలిఅనే కార్యక్రమాన్ని ఐదవ తరగతి విద్యార్థిని సాయి రిషిత ఆకాశ గగనాన చంద్రయాన్ నమూనాను ఆరో తరగతి విద్యార్థి హర్షవర్ధన్, ప్రకృతి ఆకర్షణ తెలియజేస్తూ మరొకరు భూగర్భ, ఉష్ణ మార్పులతో సంభవించు వాల్కెనో నమూనాను ఏడవ తరగతి విద్యార్థి మనస్వి, ఆస్ట్రో ఫిజిక్స్ సంబంధించిన సోలార్ వ్యవస్థ యొక్క నమూనాను అలాగే ఏడో తరగతి విద్యార్థిని దీక్ష, ఇలాగే అనేకమంది అనేక రకాలైన సైన్స్ నమూనాలను దర్శించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని ప్రజలకు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ

## సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 28 :** విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని సైన్స్ టీచర్ శివకుమారి అన్నారు. శుక్రవారం అయ్యవారి పల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానాన్ని ఉపయోగించుకోవాల్సింది మానవ కల్యాణానికే గాని హెూమానికి కాదని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివి రామన్ ఎఫెక్ట్ ప్రయోగాన్ని విజయవంతమైన రోజు కాబట్టి సైన్స్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. పాఠశాల విద్యార్థుల చేత సైన్స్ ప్రయోగాలు నిర్వహించి సైన్స్ పట్ల విద్యార్థుల్లో విజ్ఞానాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలో తెలియజేశారు. పాఠశాలలో పనిచేస్తున్న శివకుమార్ మేడం విద్యార్థుల చేత అనేక ప్రయోగాలు నిర్వహిస్తూ సైన్స్ పట్లఅవగాహన కల్పించి విద్యార్థుల్లో భవిష్యత్తులో మంచి ప్రయోగాలు చేసి మంచి బహుమతులు పొందాలని ఆకాక్షించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హనుమంతరావు శివకుమారి, పద్మప్రియ, ప్రసన్న, అంగన్వాడీ కార్యకర్త సుమలత, ఆయా శిరీష పాల్గొన్నారు.

## శనగ పంట పరిశీలించిన వ్యవసాయాధికారి



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 28 :** శాఖవరం గ్రామంలో మండల వ్యవసాయాధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్ మరియు కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప. అనసూయ రైతులతో కలిసి శనగ పంట పొలాలను పరిశీలించారు. శనగ పంటలో మొదలు కుళ్ళు, వేరు కుళ్ళు తెలుగు ఉన్నట్లు గుర్తించారు. నివారణకు తెగుళ్ళు సోకిన పొలాల్లో పంట మార్పిడి (జొన్న, సజ్జ, కొర్ర)చేసుకోవాలని తెలిపారు. ఉధృతి ఎక్కువకు కాకుండా ఎకరాకు 200గ్రాములు కార్బన్ డైజిమ్ మరియు 600 గ్రాముల మాన్కోజెబ్ లేదా ట్రైకో డేర్మా విరిడి 5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ వారి సలహాలు సూచనలు తో పంటను సాగు చేస్తారు. కోత అనంతరం రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా శనగ పంటను మార్కెట్ ధర కంటే 20 నుంచి 30 శాతం అధిక అధిక ధరతో కొనుగోలు చేస్తారు. ఏఓ ఎం. హేమంత్ భరత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం సహకారంతో ప్రతి రైతుకి ఒక ప్రత్యేక విశిష్ట సంఖ్య(యూనిక్ నెంబర్)ఇవ్వడం ద్వారా వ్యవసాయాన్ని సులభతరం చేసి పారదర్శకంగా సేవలను అందించడం కోసం చేయబడుతున్న బృహత్కరమైన రైతు ప్రత్యేక విశిష్ట సంఖ్య (యూనిక్ నెంబర్)నమోదు కార్యక్రమం అని తెలియజేసారు. కావున రైతులు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి రైతు ఆధార కార్డు,పట్టాదారు పాసు పుస్తకాలు, మొబైల్ నెంబర్ తీసుకొని ప్రత్యేక పోర్టల్ లో అన్ని వివరాలు నమోదు చేసుకొని తర్వాత ఒక ప్రత్యేక విశిష్ట సంఖ్య పొందవచ్చునని తెలిపారు. తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే వివిధ రకాల పథకాలు, రాయితీలు, పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, యంత్ర పరికరాలు, పంటల బీమా, పెట్టుబడి రాయితీలు, తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు, అలాగే రైతులు అందరూ తప్పనిసరిగా రబీ సీజన్లో వేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలని అలాగే కెవైసి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సాంకేతిక వ్యవసాయ అధికారి పి. దుర్గా మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు వై. ప్రభా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకపోతే జరిమాన తప్పదు

మార్చి1 నుంచి మారిన నిబంధనలు..
ఇక మైనర్ వాహనం నడిపితే 25 వేల రూపాయలు జరిమానా..!




**పుల్లల చెరువు పెన్ పవర్ ఫిబ్రవరి 28 :** కొత్త రవాణా నియమాలు కొత్త డ్రైవింగ్ లైసెన్స్ రూల్స్ 2025 మార్చి 1 నుండి అమలులోకి రానున్నాయనీ ఎస్సై సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ప్రజలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే, మీరు భారీ జరిమానా చెల్లించవలసి ఉంటుందనీ ఆయన అన్నారు. కొత్త నిబంధనల ప్రకారం ఎవరైనా అతివేగంతో వాహనం నడిపితే రూ. 1000 నుంచి రూ. 2000 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ. 500 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. హెల్మెట్ ధరించకుంటే వాహనం నడిపి నట్లయితే రూ. 100, సీట్ బెల్ట్ పెట్టుకోకుంటే కారు నడిపితే రూ. 1000 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. మీడియా నివేదికల ప్రకారం, వాహనం నడుపుతున్నప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ చాలా ముఖ్యమైనదిగా మారిందనీ,మైనర్ డ్రైవింగ్ చేస్తే భారీ జరిమానా విధిస్తారు. 18 ఏళ్ల లోపు వారు డ్రైవింగ్‌కు పాల్పడితే రూ. 25,000 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అంతే కాకుండా వాహన యజమాని డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేయవచ్చుఅనితెలిపారు. అలాగే, మైనర్‌కు 25 సంవత్సరాల వయస్సు వరకు లైసెన్స్ ఇవ్వరు. 18 ఏళ్లు నిండిన తర్వాత మాత్రమే లైసెన్స్ జారీ చేయబడుతుంది. అధిక వేగంతో డ్రైవింగ్ చేస్తే 1,000 రూపాయలుకి బదులుగా 2, 000వేల రూపాయలు జరిమానా. సాధారణ నిబంధన ఎల్ బోర్డు లేకుండా టాక్సీ డ్రైవర్ దురుసుగా ప్రవర్తిస్తే 150 రూపాయలు యూనిఫాం లేకుండా డ్రైవింగ్ చేయడంనేరానికి ఇతర నేరాలకు సంబంధించి గరిష్టంగా 500, డిఎల్, ఆర్షి పత్రం లేకపోతే 1000 రూపాయలు వాహనానికి సంబంధించి సమాచారం ఇవ్వడానికి నిరాకరిస్తే1000 రూపాయలు, మైనర్‌లు వాహనాలునడపడిపితే 25000వేల రూపాయలు జరిమాను విధిస్తామన్నారు.

అప్కాస్ విధానాన్ని రద్దు చేసి

## ప్రైవేటు ఏజెన్సీలను ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

ఆర్డీఓ కార్యక్రమం వద్ద సిఐటియూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ధర్నా






**కావలి, పెన్ పవర్ ఫిబ్రవరి 28 :** సిఐటియు అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు శుక్రవారం ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ సన్నీ వంశీ కృష్ణకి అర్జీనివ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్కాస్‌ను రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలో పెట్టి మున్సిపల్ కార్మికులను ఏజెన్సీలకు అప్పచెప్పాలని చూస్తుందని ఇది సరైన విధానం కాదని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రైవేటు కాంట్రాక్టర్లు ఉన్నప్పుడు మున్సిపల్ కార్మికులు అనేక ఇబ్బందులు పడ్డారని సక్రమంగా జీతాలు ప్రతినెల రాకుండా పిఎఫ్, ఈఎస్ఐ కార్మికుల ఖాతాలో ప్రతి నెల జమ అయిన పరిస్థితులు లేవని కార్మికులు పోరాటాలు చేసి నాలుగు, ఐదు నెలలకు జీతాలు తీసుకున్న సందర్భాలు ఉన్నాయని, పని ఒత్తిడి, కాంట్రాక్టర్లు ఇబ్బందులు ఉండేవని గత ప్రభుత్వం అప్కాస్ ను ఏర్పాటు చేసి మున్సిపల్ కార్మికులను నియమించడం జరిగిందని అన్నారు. అప్పటినుండి కార్మికులకు ప్రతినెల జీతాలు పీఎఫ్, ఈఎస్ఐ ప్రతినెలా కార్మికుల ఖాతాలో జమవుతున్నాయియని ఇప్పుడు ఆ విధానాన్ని తీసేసి గత విధానాన్ని మరలా తీసుకురావాలని కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చూస్తున్నారని గత ప్రభుత్వము కంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే కార్మికులకు మెరుగైన వసతులతో పాటు పర్మినెంట్ చేస్తారని కార్మికులు ఆలోచించి ఓట్లు వేసి గెలిపించారని గెలిచిన తర్వాత పర్మనెంటు చేయకపోగా ఉన్న అప్కాస్ నే తీసివేసి కార్మికులను ఇబ్బందులకు గురిచేయాలని చూడటం ఇది విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి మాది కార్మికుల ప్రభుత్వమని నిరూపించుకోవాలని కోరారు. కార్మికులను పర్మినెంట్ చేసేంతవరకు దశలవారీ పోరాటాన్ని కొనసాగిస్తామని పోరాటాలు ద్వారానే కార్మికులు హక్కులు సాధించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి. తిరుపాలు, సిఐటియు నాయకులు వై. కృష్ణమోహన్, జి. మధుసూదన్ రావు, బి. కృష్ణయ్య, యూనియన్ నాయకులు తురక సీనయ్య, బి. మహేష్, ఒంగోలు రమేష్, కే. బాబు, ఎం. పోలయ్య, ఎస్ ఆనందరావు, క్రాంతి కుమార్ మహిళా నాయకులు రాజ్యలక్ష్మి, పి చిన్నమ్మ, అనిత జ్యోతి, సుకన్యతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు ప్రజలకు అందిస్తున్న

## ఉన్నతమైన సేవలను గుర్తించండి బహుశా..

తల్లిదండ్రులు కూడా ఇలాంటి సేవలు చేరేమో.... సిపిఐ నియోజకవర్గ సెక్రటరీ కొప్పర్తి నాగరాజు



**కావలి పెన్ పవర్ ఫిబ్రవరి 28 :** కావలి పట్టణము మరియు పరిసర ప్రాంతాలు ప్రజలు కొంత మేరకు ఆరోగ్యంగా చక్కగా జీవనం సాగిస్తున్నారంటే అది కేవలం కావలి మున్సిపాలిటీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులే దీనికి కారణమని కావలి సిపిఐ నియోజకవర్గ నాయకులు కొప్పర్తి నాగరాజు "పెన్ పవర్ ప్రతినిధి"తో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ మరియు రాష్ట్ర మంత్రులు కానీ ఒక రాజకీయ నాయకులు ఒక నియోజకవర్గంలో కానీ ఒక మండలంలో కానీ ఒక గ్రామంలో కానీ పర్యటించాలి అంటే అక్కడ తప్పనిసరిగా పారిశుద్ధ కార్మికుల యొక్క అవసరత ఎంతైనా ఉందని గమనించాలని తెలిపారు. కానీ పారిశుద్ధ్య కార్మికులను ఉన్నత అధికారులు రాజకీయ నాయకులు మరి ఎందుకు వారిని అంత చులకనగా చూస్తున్నారో నాకైతే మిలియన్ డాలర్ల ప్రశ..... అని అన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్క కుటుంబంలో నిద్ర లేచి నుండి దగ్గర నుండి నిద్ర పోయేంతవరకు మన ఇంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఒక్కరోజు పారిశుద్ధ్య కార్మికులు పనిచేయకపోతే ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలని తెలిపారు. అయితే పారిశుద్ధ్య కార్యక్రమం ప్రజల కోసం ప్రజల ఆరోగ్యం కోసం రాజకీయ నాయకులు పర్యటిస్తున్నప్పుడు ఆ ప్రాంతంలో పరిశుభ్రంగా ఉండాలని నిరంతరము తను రెక్కల కష్టముతో ఈరోజు ఈ రాష్ట్రం కావచ్చు నియోజకవర్గం కావచ్చు మండలం కావచ్చు ఏదైనా సరే పారిశుద్ధ్య కార్మికులకు పైన ఆధారపడి ఉంటుంది. అలాగే అటువంటి పారిశుద్ధ్య కార్మికులకు సక్రమంగా జీతాలు ఇవ్వకుండా అలాగే ఉన్న ఉద్యోగాలను తీసివేస్తామని ఎందుకు ఈ అధికారులు రాజకీయ నాయకులు ప్రభుత్వం వారిని ఇలాంటి ఇబ్బందులకు గురి చేస్తున్నారు తెలియటం లేదని కార్మికుల పట్ల తనకున్న అభిమానాన్ని వెళ్ళబుచ్చారు కరోనా కష్టకాలములో ఎవరు పనిచేయని పరిస్థితిలో చనిపోయిన శవాలను అక్కడ పడవేస్తే కొంతమందిని మున్సిపాలిటీ అధికారులు రిక్రూట్ చేసుకొని వారికి సరైన వేతనం కూడా ఇవ్వకుండా ఆ టైములో పనిచేసిన వారికి జీవన ఉపాధి చూపించకుండా వారిని అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి వారి కుటుంబాలను వీధిన పడ్డే పడవేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. పనిచేయుచున్న పారిశుద్ధి కార్మికులను ఏదో వంక చూపి వారిని తీసివేసి వారి జీవన ఉపాధి మీద ప్రతాపం చూపడం ఎంతవరకు కరెక్ట్ అని వారి ప్రశ్నించారు. ఏది ఏమైనప్పటికీ పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే కావలి నియోజకవర్గం, రాష్ట్రం కావచ్చు, ఏదైనా కావచ్చు ఎలా ఉంటుంది అనేది సామాన్య ప్రజలు, అధికారులు రాజకీయ నాయకులు ఆలోచించాలని.... వారికి ఇవ్వవలసిన రాయితీలు, జీతభత్యాలు, ప్రభుత్వం నుండి ఏవైతే వారికి ఉన్నవో అవి సకాలంలో ఇస్తే వారు ఎంతో సంతోషంతో ఇంకా ఉత్సాహంతో పని చేస్తారని తెలిపారు. అంతేకాకుండా పనిచేసేవారిని చేయనీకుండా వారిని తీసేస్తాం... వీరిని తీసేస్తాం... మస్టర్లు వెయ్యము... అని మున్సిపల్ అధికారులు మాటిమాటికి పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వేసినట్టు వారిని మనోవేదనకు గురి చేయకుండా ప్రశాంతంగా ఉద్యోగం చేసుకొనిస్తే వారి కుటుంబాలు హాయిగా ఉంటాయి. ఉన్నత అధికారులు కూడా వారి విషయంలో కొంచెం శ్రద్ధ వహించి వారి అభ్యున్నతికి తోడ్పడే విధంగా ఉండాలని కోరారు. వారికి అన్ని విధాల అధికారులు, రాజకీయ నాయకులు అండగా ఉండి వారిని ఎంతో ప్రోత్సహించేందుకు మనం ముందుండి నడిపించాలని వారు తెలిపారు.

## ప్రభుత్వ భూములపై నిఘా పెట్టాలి : కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు/మార్కాపురం పెన్ పవర్ ఫిబ్రవరి 28 :** ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా గట్టి నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా స్పష్టం చేసారు. శుక్రవారం జూయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి మార్కాపురం సౌజన్య ఫంక్షన్ హాల్‌లో డివిజన్ స్థాయి ప్రత్యేక రెవెన్యూ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని స్పష్టం చేశారు. స్థానిక పరిస్థితులను విఆర్‌ఓలు, సర్వేయర్లు నిరంతరం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను విడిపించి కబ్జాదారులపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని చెప్పారు. మీ కోసం, రెవెన్యూ సదస్సులు అర్జీలను, సకాలంలో సహేతుకంగా పరిష్కరించాలని స్పష్టం చేసారు. రీసర్వే ప్రక్రియను రైతుల సమక్షంలోనే నిర్వహించాలని, నిబంధనల ప్రకారం ముందస్తుగా నోటీసులు జారీ చేయాలని చెప్పారు. సర్వే అనంతరం రైతుల నుంచి రసీదు తీసుకోవాలని చెప్పారు. రీసర్వే పురోగతిని ప్రతి రోజు తాను సమీక్షిస్తానని కలెక్టరు చెప్పారు. ఏమైనా అవకతవకలు ఉన్నట్లు గుర్తిస్తే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

గ్రౌండ్ ట్రూతింగ్ సమయంలో తహశీల్దార్, సర్వేయర్, విఆర్‌ఓ కచ్చితంగా క్షేత్ర స్థాయిలో వుండాలని కలెక్టరు స్పష్టం చేసారు. మ్యుటేషన్ ప్రక్రియకు కచ్చితంగా నిబంధనలు పాటించాలని, ఆన్‌లైన్‌లో ఉన్న వ్యక్తులే ఫీల్డ్ లోనూ ఉన్నారో లేదో సర్వేయర్లు కచ్చితంగా పరిశీలించాలని కలెక్టరు చెప్పారు. ఆ వివరాలు సరిపోకపోతే తక్షణమే తహశీల్దార్ దృష్టికి తీసుకు వెళ్ళాలన్నారు. అటవీ భూముల సంరక్షణ పై మరింత శ్రద్ధ పెట్టాలని కలెక్టరు చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ బి. చిన్న ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టరు సహదిత్ వెంకట త్రివినాగ్, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాష, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, తహశీల్దార్లు, ఎన్ ఫోర్సుమెంట్ డిప్యూటి తహశీల్దార్లు, సర్వేయర్లు, ఫుడ్ ఇన్స్పెక్టర్లు, అటవీ శాఖ అదికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలి : మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 28 :** విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు శుక్రవారం పొదిలి పట్టణంలోని నిర్మలా కాన్వెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగే అవకాశాలు ఉంటాయన్నారు విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనలను తిలకించిన ఆదిమూలపు సురేష్ సంతోషాన్ని వ్యక్తపరిచారు అలాగే విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కలిగిస్తున్నందుకు నిర్మలా కాన్వెంట్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో నిర్మలా కాన్వెంట్ కరస్పాండెంట్ సిస్టర్ రూబీ, హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ రాణి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాల



**(3వ పేజీ తరువాయి)** సి. హెచ్. నాగేశ్వరరావు మాట్లాడుతూ, జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు సైన్స్ దినోత్సవ యొక్క ప్రాముఖ్యతను క్షుణ్ణంగా విద్యార్థులకు వివరించారు. కరస్పాండెంట్ అయ్యలరెడ్డి సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను మరియు సి. వి. రామన్ చేసిన ప్రయోగాలను వారి ఫలితాలను వివరించారు. అనంతరం సైన్స్ దినోత్సవం లో నైపుణ్యతను ప్రదర్శించి బహుమతుల్లో పొందిన విద్యార్థిని, విద్యార్థులకు అందజేశారు. విద్యార్థుల్లో మంచి ప్రేరణ కలిగించి వారికి సృజనాత్మక సందేశాన్ని అందించి నా అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ అభినందించారు.

## రాష్ట్ర బడ్జెట్ జనరంజకం

ముస్లిం వర్గాలకు ఎంతో మేలు



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 28 :** రాష్ట్రంలోని తెలుగుదేశ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజక మైనదని పొదిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు షేక్ కాలే షా, ఎస్ ఖాదర్, షేక్ రబ్బాని లు చెప్పారు శుక్రవారం నాడు వారు పొదిలిలో మాట్లాడుతూ బడ్జెట్ ను ఎంతో ప్రశంసించారు ముస్లిం వర్గాలకు బడ్జెట్లో 54 34 కోట్లు కేటాయించడం సంతోషదాయకమన్నారు ముస్లిం వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎంతగానో మేలు చేస్తుందన్నారు ముస్లిం వర్గాల అభివృద్ధి కోసం బడ్జెట్లో భారీగా నిధులు కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర మైనారిటీ, మరియు న్యాయ శాఖ మంత్రి ఎంఎండి ఫరూక్ లకు వారు ముస్లిం వర్గాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

## దర్జీలేకపోతే దర్జాతనం లేదు

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరిఎరిక్షన్ బాబు



**ఆర్‌సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 28 :** ప్రతి ఒక్కరి జీవనవిధానంలో వారి వేషాధారణలో అందంగా కనిపించడంలో దర్జీలపాత్ర విలువైనదని,దర్జీలు లేకుంటే అసలు దర్జాతనం లేదని దర్జీలను గౌరవించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. సోమవారం టైలర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన టైలర్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. టైలర్స్ వృత్తిలో కొనసాగుతు అనేక వ్యయప్రయాలకు గురవుతున్న టైలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,టైలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతొ చర్చించి టైలర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరతానన్నారు. టైలర్స్ అసోసియేషన్ అభివృద్ధికి లక్షరుపాయల విరాళం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రటైలర్స్ సోసైటి అధ్యక్షులు మల్లికార్జున,పట్టణ టైలర్స్ నాయకులు, టిడిపి నాయకులు పాల్గోన్నారు.

## శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు

మహాశివరాత్రి సందర్భంగా శ్రీ స్వామివారి ఆదాయం రూ.27,95,012



**చంద్రశేఖరపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 28 :** చంద్రశేఖరపురం మండలం కోవిలంపాడు పోస్ట్ మిట్టపాలెం గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానమునకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు సందర్భంగా మొత్తం రూ. 27,95,012లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ తెలిపారు ఈ సందర్భంగా వార్లు మాట్లాడుతూ గత సంవత్సరం కంటే రూ. 4,02,555లు ఆదాయం పెరిగినట్లు తెలిపారు హుండీ ద్వారా ఆదాయం రూ. 16,86,692 టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ. 2,83,280 లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ. 2,42,910, అన్నదానం విరాళముల ద్వారా ఆదాయం రూ. 2,93,717, మహాప్రాకార నిర్మాణమునకు విరాళంల ద్వారా ఆదాయం రూ. 1,07,717, ఉభయ దాతల విరాళములు రూ. 1,80,696లు వచ్చినట్లు తెలిపారు మహాశివరాత్రి పండుగను దిగ్విజముగా జరుపుకొనుటకు సహకరించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి మరియు గ్రామస్తులకు, పోలీసు వారికి, వివిధ శాఖల డిపార్ట్మెంట్ వారికి, మీడియా వారికి, ఆలయ సిబ్బందికి, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ వి. ఉష, కొమ్మినేని వెంకట్రావు పాల్గోన్నారు.